విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం 4, అక్టోబరు 2026




### కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో
# వైభవంగా తులసి దళార్చన
## భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉభయదాతలు

(విశాఖపట్నం, ప్రభాతవార్త)

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి శనివారం నిర్వహించే తులసి దళార్చనను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, తులసి దళార్చనను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని తులసి దళాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. తులసి దళార్చన సేవలో ఉభయదాతలు పాల్గొని అమ్మవారిని (తరువాయి 8వ పేజీలో)



### సీఐఐ ప్రాంతీయ సదస్సుకు
# పకడ్బందీ ఏర్పాట్లు
## అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశాలు



విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త :

ఈ నెల 7న గంభీరం ఐఐఎంలో నిర్వహించనున్న సీఐఐ ప్రాంతీయ భాగస్వామ్య సదస్సుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరితో కలిసి సదస్సు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ సదస్సుకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్యేలు, పరిశ్రమల ప్రతినిధులు సహా సుమారు 500 మంది హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లను ముందుగానే పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. వీవీఐపీ, వీఐపీ, ప్రతినిధుల వాహనాల పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రవేశ పాసులు, గుర్తింపు కార్డులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రముఖులకు ఆహ్వాన పత్రాలను సకాలంలో అందజేయాలని సూచిం చారు. సదస్సులో అవగాహన ఒప్పందాలు కుదర నున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పెవిలియన్, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రదర్శన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

సదస్సు ప్రాంగణం, పరిసరాల్లో నగర సుందరీకరణ, ప్రచారం, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేపట్టాలని సూచిం చారు. వైద్య శిబిరాలు, అగ్నిమాపక భద్రత, ఆహార భద్రత, నిరంతర విద్యుత్ సరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశిం చారు. కేటాయించిన బాధ్యతలను అధికారులు స్పష్టంగా తెలుసుకుని, క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని, గుర్తించిన లోటుపాట్లను వెంటనే సరిదిద్దుకోవాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సదస్సును విజయవం తంగా నిర్వహించేందుకు పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సమీక్షలో డీసీపీ మణికంఠ, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాథుర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆదిశేషు, పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సింహగిరి ప్రదక్షిణ
# భోజనాల బిల్లుపై ఆరోపణలు




## రూ.48.45 లక్షల ఖర్చుకు బదులు
## రూ.83.83 లక్షల బిల్లు పెట్టారని ఆరోపణలు

సింహాచలం, అక్టోబర్ 3, ప్రభాతవార్త :

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి గిరి ప్రదక్షిణ సందర్భంగా విధులు నిర్వహించిన సిబ్బందికి భోజనాల ఏర్పాట్లలో భారీగా బిల్లులు పెట్టారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో దేవస్థానం అన్నదాన సత్రం సిబ్బందితో భోజనాలు తయారు చేయించి సిబ్బందికి అందించేవారని, 2024లో కేటరింగ్ సంస్థకు బాధ్యత అప్పగించినట్లు తెలుస్తోంది. 2025లో అప్పటి ఈవో కేటరింగ్ విధానాన్ని వ్యతిరేకించి తిరిగి అన్నదాన సత్రంలోనే భోజనాలు తయారు చేయించినప్పటికీ, ఈసారి మళ్లీ కేటరింగ్ సంస్థకు బాధ్యత అప్పగించినట్లు సమాచారం. టిఫిన్‌కు రూ.125, మధ్యాహ్నం, రాత్రి భోజనానికి రూ.195 చొప్పున ధర నిర్ణయించినట్లు చెబుతున్నారు. గిరి ప్రదక్షిణ సందర్భంగా సిబ్బందికి భోజనాలు అందించినందుకు కేటరింగ్ సంస్థ రూ.83.83 లక్షల బిల్లు సమర్పించినట్లు ఆరోపణలు (తరువాయి 8వ పేజీలో)



### మేయర్ పీఠంపై
# ఉత్కంఠ!

- జీవీఎంసీ ఎన్నికలు సమీపిస్తుండటంతో అభ్యర్థుల అన్వేషణ
- కూటమి.. వైఎస్సార్‌సీపీలో కొనసాగుతున్న అంతర్గత కసరత్తు
- సామాజిక సమీకరణాలపై ప్రత్యేక దృష్టి

(విశాఖపట్నం-ప్రభాతవార్త)

జీవీఎంసీ రెండో సాధారణ ఎన్నికలు సమీపి స్తున్న నేపథ్యంలో నగర రాజకీయాల్లో మేయర్ పీఠంపై చర్చ జోరందుకుంది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అధికార యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేస్తుండగా.. ప్రధాన రాజకీయ పార్టీలు మాత్రం మేయర్ అభ్యర్థి ఎంపికపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. అధికార కూటమి, ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ శిబిరాల్లో మేయర్ అభ్యర్థుల కోసం అన్వేషణ కొనసాగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది.

మేయర్ అభ్యర్థి ఎంపికలో సామాజిక సమీకరణాలు కీలకంగా మారే అవకాశం ఉందన్న చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ముఖ్యంగా యాదవ, మత్స్యకార, బీసీ వెలమ, గవర సామాజిక వర్గాలకు చెందిన నాయకుల పేర్లను ఆయా పార్టీలు పరి శీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయా సామాజిక వర్గాల ప్రాతినిధ్యం, నగరంలోని రాజకీయ పరిస్థితులు, వార్డుల వారీగా ఉన్న సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**రిజర్వేషన్‌పై ఆసక్తి**

మేయర్ పదవికి సంబంధించిన రిజర్వేషన్‌పై స్పష్టత వచ్చిన తర్వాత అభ్యర్థుల ఎంపికలో మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రిజర్వేషన్ ఏ సామాజికవర్గానికి దక్కుతుందన్న అంశం మేయర్ అభ్యర్థి ఎంపికపై నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని నిశితంగా గమనిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే జీవీఎంసీ పరిధిలో (తరువాయి 8వ పేజీలో)

### స్వదేశీ వస్తు ఉత్పత్తుల వినియోగాన్ని
# ప్రోత్సహించాలి
## ఖాదీ సంతను సందర్శించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్



విశాఖపట్నం- అక్టోబర్ 3, ప్రభాతవార్త :

అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పరశురామరాజు అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో ఏర్పాటు చేసిన ఖాది సంతను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఖాది సంతను గాంధీ జయంతి రోజు మాత్రమే నిర్వహించేవారమని ఈ సంవత్సరం పరశురామరాజు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. పూర్వం మన చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉండేదని తెలియజేశారు. రాచరిక కాలంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన రాణులు ప్రత్యేకంగా మన మగ్గాలపై నేసిన పట్టు వస్త్రాలను తెప్పించుకునే వారని అన్నారు. చేనేత వస్త్రాలకు సంబంధించి నైపుణ్యం కలిగిన కళాకారుల బొటన వేళ్లను కత్తిరించడం ద్వారా ఆ కళను అంతం చేసే విధంగా ప్రయత్నాలు కూడా చేశారు తెలియజేశారు. తర్వాత కాలంలో మగ్గాలపై నేసిన వస్త్రాల కంటే యంత్రాలతో తయారైన వస్త్రాలకు ప్రాముఖ్యత పెరిగిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు ప్రజలందరూ స్వదేశీ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ధానేశ్వరరావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఎన్ జ్యోతి, జిల్లా మీడియా కన్వీనర్ టీ కోటేశ్వరరావు తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జీవీఎంసీ ఎన్నికలపై
# కసరత్తు ముమ్మరం!
## సామాజికవర్గాల వారీగా ఓటర్ల వివరాల సేకరణ పూర్తి
## పురపాలక శాఖ కమిషనర్, డైరెక్టర్‌కు నివేదిక

(విశాఖపట్నం-ప్రభాతవార్త)

జీవీఎంసీ రెండో సాధారణ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తును వేగవంతం చేసింది. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన సామాజిక వర్గాల వారీగా ఓటర్ల వివరాల సేకరణను పూర్తి చేసి నివేదికను సిద్ధం చేసింది. జీవీఎంసీ పరిధిలోని వార్డుల వారీగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా ఓటర్ల వివరాలను సేకరించిన అధికారులు రూపొందించిన నివేదికను పురపాలకశాఖ కమిషనర్, డైరెక్టర్‌కు పంపినట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి తెలిపారు. జీవీఎంసీ పరిధిలోని 120 వార్డుల్లో సామాజికవర్గాల వారీగా ఓటర్ల వివరాలను అధికారులు పరిశీలించారు. ఆయా వార్డు ల్లో అందుబాటులో ఉన్న ఓటర్ల సంఖ్య, సామాజికవర్గాల వారీగా ఉన్న వివరాలను క్రోడీకరించి ఎన్నికల ప్రక్రియకు అవసరమైన సమాచారాన్ని సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ వివరాలు ఎన్నికల సమయంలో వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియకు కీలకంగా మారనున్నాయి.

**ఎస్టీకి ఒకటి.. ఎస్సీలకు పది**

అధికారులు రూపొందించిన నివేదిక ప్రకారం ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు, ఎస్సీలకు 10 వార్డులు కేటాయించాల్సి ఉంది. ఎస్సీ కేటగిరీలో ఐదు వార్డులు మహిళ లకు, మరో ఐదు వార్డులు పురుషులకు కేటాయించాల్సి ఉంటుందని పేర్కొ న్నారు. అదేవిధంగా బీసీ మహిళలకు 20 వార్డులు, బీసీ జనరల్‌కు 20 వార్డులు కేటాయించాల్సి ఉండగా, ఓపెన్ కేటగిరీకి 69 వార్డులు ఉన్నట్లు అధికారులు వివరించారు. సామాజికవర్గాల వారీగా సేకరించిన ఓటర్ల వివరాలను పరిగణనలోకి తీసుకుని రిజర్వేషన్లకు సంబంధించిన తదుపరి ప్రక్రియ కొనసాగనుంది.



**అభ్యర్థుల ఎంపికలోనూ కీలకం**

వార్డుల వారీగా సామాజికవర్గాల వివరాలు అందుబాటులోకి (తరువాయి 8వ పేజీలో)

### కెజీహెచ్‌లో ఘనంగా
# సేవా సంకల్ప వైద్య శిబిరం

- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేలు గంటా, విష్ణు కుమార్‌రాజు
- వివిధ ప్రభుత్వ ఆరోగ్య పథకాల స్టాల్స్ ప్రదర్శన
- బీపీ చూపించుకున్న ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు

విశాఖపట్నం, అక్టోబర్ 3ప్రభాత వార్త :

విశాఖ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి,డాక్టర్ .పి.జగదీశ్వర రావు, అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల మేరకు శని వారం కె.జి.హెచ్‌లో సేవా సంకల్ప వైద్య శిబిరం నిర్వహిం చారు ఈ శిభిరం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుండి వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రాం, లెప్రసీ, క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రాం, ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రాం, హై రిస్క్ ప్రేగ్నన్సీ, మలేరియా, డెంగ్యూ వంటి ఇతర ప్రోగ్రాం ల అధికారులు వారి స్టాల్స్‌ను ప్రదర్శించారు. ఈ స్టాల్స్ ద్వారా ప్రభుత్వ ఆరోగ్య పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు స్టాల్స్ నందు



ప్రజలకు వైద్య సేవలందించారు. ఈ స్టాల్స్ ను ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు పి.విష్ణు కుమార్ రాజు, గంటా శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు పి.విష్ణు కుమార్ రాజు ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పి.ఎం.జె.వై., అయుష్, మహిళా సంరక్షణ వాక్సినేషన్ పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా (తరువాయి 8వ పేజీలో)

### 'చకోరా' ప్రీ రిలీజ్ ఈవెంట్లో పాల్గొన్న
# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చొక్కాకుల వెంకటరావు
## సినిమా ఈ నెల 9న విడుదల



విశాఖపట్నం అక్టోబర్ 3, ప్రభాత వార్త :

విశాఖపట్నం, ఆర్కే బీచ్ లో హైజాయ్ ఎంటర్టైన్మెంట్ చిత్ర నిర్మాత సిహెచ్ రామారావు ఆధ్వర్యంలో మంగా శ్రీనివాస్ దర్శకత్వంలో చకోర సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ముఖ్య అతిథులుగా స్టార్ డైరెక్టర్ శివ నిర్వాణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చొక్కాకుల వెంకటరావు పాల్గొని చిత్ర బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 9 న సినిమా రిలీజ్ అవుతున్న సందర్భంగా అందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరు మామ ఈవెంట్ ప్రేక్షలను మంత్రముగ్ధుల్ని చేసింది. ఈ కార్యక్రమంలో చిత్ర బంధం యూనిట్లు అందరూ పాల్గొన్నారు.

### జీజీహెచ్ సూపరింటెండెంట్
# డాక్టర్ కె.రాంబాబుకు ఘన సత్కారం



విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త :

రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (ఎడీఎంఈ)గా పదోన్నతి పొంది, రాజమహేం ద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా నూతన బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ కె.రాంబాబుకి శనివారం ఆంధ్రా మెడికల్ కళాశాల (ఎఎంసీ) జనరల్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు. ఎఎంసీలో జరిగిన ఈ ఆత్మీయ సత్కార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యారాణి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి హాజరై డాక్టర్ రాంబాబుని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'అతి తక్కువ వయసులోనే ఏడీఎంఈగా పదోన్నతి పొంది, రాజమహేం ద్రవరం వంటి పెద్ద ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టడం ఎంతో అభినందనీయమని, డాక్టర్ రాంబాబు 26 ఏళ్ల సుదీర్ఘ అనుభవం, అంకితభావం వైద్య విద్యార్థులకు స్ఫూర్తిదాయక మన్నారు. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, (తరువాయి 8వ పేజీలో)

# వైభవంగా తులసి దళార్చన

(7వ పేజీ తరువాయి)

దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ప్రతి శనివారం నిర్వహించే ఈ తులసి దళార్చన సేవలో భక్తులు, ఉభయదాతలు పాల్గొంటున్నారని దేవస్థానం అధికారులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ సిబ్బంది అవసరమైన ఏర్పాట్లు చేశారు.

# సింహగిరి ప్రదక్షిణ భోజనాల బిల్లుపై ఆరోపణలు

(7వ పేజీ తరువాయి)

ఉన్నాయి. ఇందులో 5 శాతం జీఎస్టీ కూడా కలిపినట్లు సమాచారం. అయితే అందుబాటులో ఉన్న అంచనాల ప్రకారం సుమారు రూ.48.45 లక్షలు మాత్రమే ఖర్చయ్యే అవకాశం ఉందని, దీంతో బిల్లుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గిరి ప్రదక్షిణ విధుల్లో సుమారు 1,800 మంది పోలీసులు, 2,000 మంది జీవీఎంసీ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, వలంటీర్లు కలిపి సుమారు 5,000 మంది ఉన్నట్లు పేర్కొంటున్నారు. వీరికి మొదటి రోజు మధ్యాహ్నం, రాత్రి భోజనాలు, మరుసటి రోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందించినట్లు చెబుతున్నారు. ఈ లెక్కల ప్రకారం సుమారు రూ.48.45 లక్షల వ్యయం అవుతుందని అంచనా.

అయితే రూ.83.83 లక్షల బిల్లు సమర్పించడంపై దేవస్థానం వర్గాల్లో చర్చ జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే సుమారు రూ.79 లక్షలు చెల్లించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపినప్పటికీ, దీనిపై అధికారికంగా ధ్రువీకరణ రావాల్సి ఉంది. ఇదిలా ఉండగా, కొండ, పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించిన ఉన్నతాధికారులకు ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేసి ప్లేటుకు రూ.390 చొప్పున బిల్లు చేసినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది. భక్తుల నుంచి వచ్చే ఆదాయంతో నిర్వహించే దేవస్థానంలో భోజనాల ఏర్పాట్లకు సంబంధించిన ఖర్చులు, బిల్లులపై పూర్తి పారదర్శకత ఉండాలని భక్తులు కోరుతున్నారు. భవిష్యత్తులో గతంలో మాదిరిగా అన్నదాన సత్రం సిబ్బందితోనే భోజనాలు తయారు చేయించే విధానాన్ని పునరుద్ధరించాలని పలువురు సూచిస్తున్నారు.

# మేయర్ పీఠంపై ఉత్కంఠ!

(7వ పేజీ తరువాయి)

వార్డుల వారీగా సామాజిక వర్గాల వివరాల సేకరణ పూర్తయిన నేపథ్యంలో.. ఆ వివరాలు కూడా పార్టీల వ్యూహాలకు ప్రాధాన్యంగా మారుతున్నాయి. ఏ వార్డులో ఏ సామాజికవర్గానికి ఎంత ప్రాతినిధ్యం ఉంది? ఆయా వర్గాల్లో రాజకీయంగా చురుకైన నాయకులు ఎవరు? వంటి అంశాలను పరిశీలిస్తూ మేయర్ అభ్యర్థి ఎంపికపై పార్టీలు అంతర్గతంగా చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

### త్వరలో తేలేనా?

జీవీఎంసీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంటున్న నేపథ్యంలో మేయర్ అభ్యర్థుల ఎంపికపై కూడా త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. అయితే ఇప్పటివరకు కూటమి, వైఎస్సార్‌సీపీ తరఫున మేయర్ అభ్యర్థులుగా ఎవరినీ అధికారికంగా ప్రకటించలేదు. ఎన్నికల షెడ్యూల్, మేయర్ పదవికి సంబంధించిన రిజర్వేషన్ తదితర అంశాలపై స్పష్టత వచ్చిన అనంతరం అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# జీవీఎంసీ ఎన్నికలపై కసరత్తు ముమ్మరం!

(7వ పేజీ తరువాయి)

రావడంతో రాజకీయ పార్టీల్లోనూ ఎన్నికల కసరత్తు మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది. ఆయా వార్డుల్లో సామాజిక సమీకరణాలు, ఓటర్ల వివరాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థుల ఎంపికపై రాజకీయ పార్టీలు దృష్టి సారించే అవకాశం ఉంది. ఇప్పటికే ఓటర్ల జాబితాల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సామాజికవర్గాల వారీగా వివరాల సేకరణ పూర్తికావడం జీవీఎంసీ ఎన్నికల కసరత్తులో మరో కీలక దశగా అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలు, ఎన్నికల నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టేందుకు యంత్రాంగం సిద్ధమవుతోంది. దీంతో జీవీఎంసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారుల కసరత్తు క్రమంగా తుది దశకు చేరుకుంటోంది.

## జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాంబాబుకు ఘన సత్కారం

(7వ పేజీ తరువాయి)

వైద్య రంగానికి మరెన్నో సేవలందించాలని" ఆకాంక్షించారు. డాక్టర్ కె.రాంబాబు మాట్లాడుతూ నాకు ఈ పదోన్నతి రావడం వెనుక నన్ను తీర్చిదిద్దిన ఆంధ్రా మెడికల్ కళాశాల, నా గురువులు, నా విద్యార్థులు, నా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉందన్నారు. 26 ఏళ్లుగా ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్‌గా పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులను చూశానని, ఐడిహెచ్ సూపరింటెండెంట్ గా, విమ్స్ డైరెక్టర్, రాష్ట్ర కోవిడ్ నోడల్ ఆఫీసర్, జీవన్‌దాన్ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా 5 ఏళ్లు పనిచేసే అవకాశం రావడం నా అదృష్టమని అన్నారు. ప్రతి పదవి నాకు ఒక పాఠం నేర్పిందని, ముఖ్యంగా కోవిడ్ సమయంలో ప్రాణాలను కాపాడటం కంటే గొప్ప అనుభూతి మరొకటి లేదని తెలుసుకున్నానన్నారు. ఇప్పుడు గోదావరి జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే నా ప్రధాన లక్ష్యమని, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం, విద్యార్థులకు మెరుగైన విద్య, ఆసుపత్రి అభివృద్ధికి నా శాయశక్తులా కృషి చేస్తానని, మీ అందరి ఆశీస్సులు, ప్రేమ ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను" అని భావోద్వేగంగా తెలిపారు. అనంతరం వారు అందించిన విశిష్ట సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు,జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సత్యప్రసాద్, మాజీ విభాగాధిపతి డాక్టర్ రాధాకృష్ణన్, నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ జి.ప్రసాద్, ప్రొఫెసర్ జి వాసవిలత, ఇతర విభాగ వైద్యులు, పీజీ విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వయం ఎపి సిగ్నేచర్ స్టోర్, ఫుల్ పిల్మెంటు కేంద్రాల పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

పద్మనాభం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:

విశాఖపట్నం జిల్లాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న స్వయం ఎపి సిగ్నేచర్ స్టోర్స్ కు,ఫుల్ ఫిల్మెంటు కేంద్రాల నిర్వాహణకు మొత్తం ఎనిమిది పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను జిల్లా సమాఖ్య ఆహ్వానిస్తున్నట్లు వెలుగు ఎపిఎం తెలిపారు. ఫుల్ ఫిల్మెంటు సెంటర్ మేనేజరు ఒకటి, సిగ్నేచర్ స్టోర్ మేనేజర్లు రెండు, వేర్ హౌస్ అసోసియేట్ ఒకటి సెక్యూరిటీ గార్డులు నాలుగు పోస్టులకు ఈనెల ఆరువ తేదీలోపు ధరఖాస్తులను పెందుర్తి టీటీడీసీ నందు అందజేయాలని కోరారు. గౌరవ వేతనాలు స్వయం ఎపి మార్గదర్శకాలు ప్రకారం ఉంటాయని చెప్పారు.ఎస్ హెచ్ జి సభ్యులకు,యువ మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని చెప్పారు.

## భీమిలి టీడీపీ పరిశీలకుడు మళ్లా సురేంద్ర పర్యటన

ఆనందపురం , అక్టోబర్ 3, ప్రభాతవార్త:

భీమిలి నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్, భీమిలి నియోజకవర్గ పరిశీలకులు మళ్లా సురేంద్ర శనివారం పలు గ్రామాల్లో పర్యటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల నుంచి స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులను కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కూటమి పార్టీ జెండాను ఎగురవేయాలని సూచించారు. అనంతరం భీమిలి నియోజకవర్గ శాసన సభ్యులు, మాజీ మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావుతో మళ్లా సురేంద్ర ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ పరిస్థితులు, రాబోయే ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలిపారు.

# జీవీఎంసీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

**పోలింగ్ కేంద్రాల నుంచి ఓట్ల లెక్కింపు వరకు పటిష్ట ఏర్పాట్లు**

**అధికారులకు కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశాలు**



విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త :

గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ రెండో సాధారణ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, సిబ్బంది నియామకం, శిక్షణ, ఎన్నికల సామగ్రి, పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి లోటుపాట్లను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ఎన్నికల సిబ్బందికి విధులపై సమగ్ర శిక్షణ అందించి, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలపై పూర్తి అవగాహనతో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ, భద్రపరిచే ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో భద్రతతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల మధ్య నిరంతర సమన్వయం ఉండాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో వినియోగించే సిబ్బందిని విశాఖ గ్రామీణ, అనకాపల్లి గ్రామీణ ప్రాంతాల నుంచి సమకూర్చుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, స్ట్రాంగ్ రూమ్‌లు, పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు భద్రతా ప్రమాణాలు పాటించాలని, అధికారులు నిర్లిప్తతకు తావులేకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మారిన వార్డుల వివరాలు, కొత్తగా చేరిన వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేసి అవగాహన కల్పించాలని తెలిపారు. పోలీసు, మీడియా, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ నిర్దేశించారు.

### 120 వార్డులు.. 1,990 పోలింగ్ కేంద్రాలు

జీవీఎంసీ పరిధిలో 120 వార్డులు, 1,990 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. మొత్తం 18,37,901 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 9,06,866 మంది పురుషులు, 9,30,916 మంది మహిళలు, 119 మంది ఇతర ఓటర్లు ఉన్నారని వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన పోలింగ్ అధికారులు, సిబ్బందిని నియమించడంతో పాటు 20 శాతం అదనపు సిబ్బందిని రిజర్వుగా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. మొత్తం 14,328 మంది పోలింగ్ సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. వార్డు వారీగా ఓటర్ల సంఖ్య, పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాల ప్రచురణ, ఎన్నికల సిబ్బంది వివరాలు, శిక్షణ కార్యక్రమాలు, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లపై కమిషనర్ వివరించారు. ఎన్నికల నిర్వహణ కోసం 4,800 బ్యాలెట్ పెట్టెలను సమకూర్చుకునేందుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. జోన్‌ల వారీగా ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రా లను గుర్తించి, సామగ్రి ప్యాకింగ్, పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల అనంతరం సామగ్రి స్వీకరణ, భద్రపరిచే ప్రక్రియతో పాటు ఓట్ల లెక్కింపు కోసం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలను గుర్తించినట్లు వివరించారు. ప్రతి స్థాయిలో ముందస్తు సన్నద్ధతతో, సమన్వయంతో పనిచేసి ఎన్నికల ను సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ తెలిపారు. సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు, డిప్యూటీ కలెక్టర్ గోవిందు, అదనపు కమిషనర్లు రమణమూర్తి, వర్మ, నల్లనయ్య, సత్యవేణి, ఎస్టేట్ ఆఫీసర్ దయానిధి, సీసీపీ ప్రభాకర్, జోనల్ కమిషనర్లు, ఏసీపీలు, ఎన్నికల విభాగం అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం



ఆనందపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:

భీమిలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మరుపిల్లి చిన్నయ్య పాత్రుడును ఆయన స్వగ్రామం పెద్దిపాలెంలో శనివారం ఘనంగా సన్మానించారు. గ్రామస్థుల ఆధ్వర్యంలో ఆనందపురం భాజపా యువ నాయకుడు పోతిన జీవన్ సంతోష్ పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ చిన్నయ్య పాత్రుడు గతంలో సర్పంచ్, ఎంపీటీసీగా గ్రామాభివృద్ధికి కృషి చేశారని, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికవడం గ్రామానికి గర్వకారణమన్నారు. అనంతరం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త భావిశెట్టి రాజు, కూరాకుల వెంకటేష్, గుండు నానాజీ, కూరాకుల మురళీ, తమ్మిన రాము, కొండబాబు, చిట్టిబాబు, చిన్న వెంకటేష్, చిన్న రామారావు, చిన్న సత్యనారాయణ, ఎలమంచిలి మురళీ, ఇల్లిపిల్లి చిన్న, ఉప్పాడ శివ, నిమ్మకాయల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను కలిసిన కేఎన్ఆర్



గాజువాక,అక్టోబర్ 3,ప్రభాతవార్త :

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో గాజువాక నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) మర్యాదపూర్వకంగా కలిశారు. జీవీఎంసీ ఎన్నికల నేపథ్యంలో గాజువాక అభ్యర్థులు వార్డుల్లో ఇప్పటికే పర్యటిస్తూ పనులు ప్రారంభించారని ఆయన అధ్యక్షునికి వివరించారు. 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా అక్టోబర్ 10న విజయవాడలో రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు కేఎన్ఆర్ తెలిపారు. ప్రతి జిల్లా నుంచి 10 మంది విద్యార్థులు పాల్గొనే ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ 25,000, ద్వితీయ రూ 15,000, తృతీయ రూ 10,000, నాలుగో, ఐదో స్థానాలకు రూ 5,000 చొప్పున అందజేస్తామన్నారు. విజేతలకు కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తారని పేర్కొన్నారు.

# సేవా సంకల్ప వైద్య శిబిరం

(7వ పేజీ తరువాయి)

ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు అధిక రక్తపోటు పరీక్ష చేయించుకున్నారు. అదేవిధంగా ప్రజలందరూ ప్రభుత్వ సేవలు వినియోగించుకోవాలని, ఈ ఉచిత వైద్య శిబిరం యొక్క లక్ష్యంగా భీమిలి శాసనసభ్యులు గంటాశ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్, డాక్టర్. ఐ.వాణి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ ఆర్.నరేంద్ర సింగ్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ బి.వి.రమణ, డి.ఎల్.ఎ.టి.ఒ డాక్టర్.ఆర్.రమేష్ డి.ఐ.ఒడాక్టర్ లూసీ, డి.పి.ఎం.ఒ., డాక్టర్ .బి.ఉమావతి,జిల్లాఅర్ .బి.ఎస్.కె. సమన్వయకర్త డాక్టర్ బి.హారిక, ఎన్టీర్ వైద్యసేవ సమన్వయకర్త డాక్టర్ .కె.అప్పారావు, అసిస్టెంట్ ప్రొఫెసర్, అడ్మినిస్ట్రేషన్, డాక్టర్. బి.కిరణ్ కుమార్, గ్రేడ్-1 నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, డి.ఎస్.డాక్టర్ ప్రదీప్‌రాజా, డి.పి.ఒ.జి.శశిభూషణ్, ఎ.పి.ఎం.ఓ.బి. నాగభూషణం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా భాజపా అధ్యక్షుడు పరశురామరాజుతో కేఎన్ఆర్ భేటీ

గాజువాక, అక్టోబర్ 3, ప్రభాతవార్త :



జిల్లా భాజపా అధ్యక్షుడు పరశు రామరాజును గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) ఆధ్వర్యంలో నాయకులు విశాఖలోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జీవీఎంసీ ఎన్నికలపై చర్చించారు. పరశురామరాజు పుట్టినరోజు సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ.. పరశురామరాజు నిత్యం కార్యకర్తలతో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ప్రారంభించిన 'జనతా వారధి' ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బగ్గు ఈశ్వరరావు, కేవీ రమణ, పడాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**లీడర్ రమణమూర్తి తదితరులపై**

# తప్పుడు కేసులను ఎత్తివేయాలి

**వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్**




విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త :

లీడర్ పత్రిక ఎడిటర్ వి.వి.రమణమూర్తి, యు.భాస్కరరావు, సుంకరి సూర్యనారాయణలపై బనాయించిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్-న్యూడెమోక్రసీ విశాఖ, విజయనగరం జిల్లాల ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. నగరంలోని అల్లిపురంలో గల సిపిఐ కార్యాలయంలో శనివారం వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లీడర్ పత్రిక ప్రజాపక్ష వహించి ప్రభుత్వ భూములు కబ్జా, ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ, దళిత మహిళా సమస్యల పరిష్కారం కోసం పలు కథనాలను ప్రచురిస్తుందని పేర్కొన్నారు. అక్రమాలను వెలికి తీస్తున్న లీడర్ పై కక్షగట్టి రెండు కేసులు ఇటీవల బనాయించారని ధ్వజమెత్తారు. ఒక కేసులో అరెస్టు చేయవద్దని హైకోర్టు చెప్పినప్పటికీ, ఏదో ఒక రకంగా అరెస్టు చేయాలనే దురుద్దేశంతో మరో తప్పుడు నాన్ బెయిలబుల్ కేసు ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 30న నమోదు చేసి మీడియా స్వేచ్ఛను హరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కేసులో ఇచ్చిన ఫిర్యాదు, ఎఫ్ఐఆర్ ను పరిశీలిస్తే ఆ ముగ్గురుపై తప్పుడు కేసుగా అవగతం అవుతుందని పేర్కొన్నారు. ఫిర్యాదుదారు మల్లవరపు శ్రీనివాసరావుకు మరొక వ్యక్తికి మధ్య ఉన్న ఆర్థికపరమైన లావాదేవీల విషయంలో మధ్యవర్తిగా ఉన్న జర్నలిస్టు సుంకరి సూర్య నారాయణ ఆ లావాదేవీల విషయంలో మూడు నెలల కిందట మల్లవరపు శ్రీనివాసరావుకు వాట్సాప్ మెసేజ్ పెట్టారని పేర్కొన్నారు. ఆ మెసేజ్‌తో ఈ విషయానికి ఎలాంటి సంబంధం లేనప్పటికీ దాంతో ముడిపెట్టి, వక్రీకరించి ఈ ముగ్గురిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారన్నారు. ఆ మెసేజ్ పరిశీలిస్తే ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు ఏమీ దానిలో లేవని తెలిపారు. నిరాహారమైన ఈ కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రెహమాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులను కాపాడుతూ పత్రికలు వార్తలు రాస్తే కేసులు బనాయించడం దారుణమని మండిపడ్డారు. భూకబ్జాదారులతో అధికార పార్టీ నాయ కులు, పోలీసులు కుమ్మక్కై ఇలాంటి చర్యలకు దిగుతున్నారని పేర్కొన్నారు. సిపిఎం కార్య దర్శి వర్గ సభ్యుడు కృష్ణారావు మాట్లాడుతూ గీతం యూనివర్సిటీ భూకబ్జాతో పాటు జిల్లాలో అనేకమంది ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారన్నారు. వాటిపై వార్తలు రాసే పత్రికలపై తప్పుడు కేసులు తగదని మండిపడ్డారు. అక్రమ నిర్మాణాలకు జీవీఎంసీ అడ్డుకట్ట వేయడానికి బదులు, అధికారులు వారికి అమ్ముడైపోవడం సిగ్గు చేటు అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర అధ్యక్షురాలు ఎం. లక్ష్మి మాట్లాడుతూ కోటిన్నర విలువ చేసే బిట్ కాయిన్ విషయంలో పోలీస్ కమిషనర్ కు సంబంధం ఉందనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో దానిపై వార్తలను లీడర్ ప్రచురించిందని, గతంలో రెండేళ్ల పసిబిడ్డను కిడ్నాప్ కేసు విషయంలో పోలీసుల వైఫల్యాన్ని ఎత్తి చూపించిందని పేర్కొన్నారు. గీత యూనివర్సిటీలో భూకబ్జాలు , ముదపాక భూములు సమస్య తదితరుల అంశాలపై వార్తలు రాస్తున్న నేపథ్యంలో వారి ప్రమేయంతోనే ఈ కేసులు నమోద య్యాయని చెప్పారు. ఫిర్యాదుదారుడు మల్లవరపు శ్రీనివాసరావు భూకబ్జా పాల్పడి ఈ అపార్ట్మెంట్ నిర్మాణం చేశాడని, జీవీఎంసీ అధికారులు ఇచ్చిన ప్లాన్ కు ఈ నిర్మాణానికి ఎలాంటి సంబంధం లేదనే ఆరోపణలపై అధికారులు నిగ్గు తేల్చి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మన్మధరావు, ఏఐటియుసి భూషణం, రాజకీయ ఖైదీల హక్కుల హక్కుల కమిటీ కన్వీనర్ కె .పద్మ, సిపిఐ ఎంఎల్ -ప్రజాపోరు జిల్లా కార్యదర్శి దేవా, ఐద్వా కుమారి, ఎన్ ఐ ఎఫ్ డబ్ల్యూ బేగం,డివైఎఫ్ఐ రాజు, భారత నాస్తిక సమాజం అధ్యక్షుడు వై.నూకరాజు, ఏఐటియుసి ఐఎఫ్టియు పి. లక్ష్మి, ముదపాక భూముల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు ఎన్ .రమణ, ఎం.రమేష్, కళాకారుల సంఘం ప్రతినిధి రంగారావు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా ప్రిన్స్ యూత్ బాలాజీ గణేష్ నిమజ్జనం

**36 అడుగుల భారీ గణేష్ నిమజ్జనం ప్రారంభించిన స్వరూపానందేంద్ర సరస్వతి**

**పండుగ వాతావరణంలో ప్రిన్స్ యూత్ కమిటీ విఘ్నేశ్వరుడి నిమజ్జనం**

మాధవధార, అక్టోబర్ 3, ప్రభాతవార్త :



స్థానిక మాధవధార సీతన్న గార్డెన్స్ ప్రాంతం గణపతి బొప్పా మోరియా..' 'జై బోలో గణేష్ మహ రాజ్‌కి జై..' అనే విఘ్నేశ్వరుడి నామస్మరణం మార్మోగింది.వినాయక చవితి ఉత్సవ పూజలలో భాగంగా స్థానిక మాధవధార,సీతాన్న గార్డెన్స్ వద్ద గల ప్రిన్స్ యూత్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలాజీ గణేష్ నిమజ్జనం శనివారం నాడు అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో కాళీ వేషాలతో,తీన్ మార్ డప్పులతో జరిగింది.కార్యక్రమంలో విశాఖ శారదాపీఠం స్వరూపానందేంద్ర సరస్వతి విచ్చేసి స్వామివారికి పలువురు అర్చకులతో కలిసి ప్రత్యేక హారతి నిర్వహించి నిమజ్జన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో జీవీఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరందరికీ యువ నేత నంబాళ్ల రాజేష్ కుమార్,కమిటీ సభ్యులు సనపల భార్గవ్,భరత్ గిరిష్ స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి పూజలు అందుకున్న చిన్న విగ్రహాన్ని మాధవ దారిలో ఊరేగింపు నిర్వహించి, 36 అడుగుల భారీ గణేష్ విగ్రహాన్ని ఫైర్ ఇంజన్ సహాయంతో అక్కడే నిమజ్జనం చేశారు.ఇరవై రోజులు పాటు విశేష పూజలు అందుకున్న వినాయకుడికి గ్రామస్తులు,భక్తులు వీడ్కోలు పలికారు.డప్పు చప్పుళ్లు, నృత్యాలు,కేరింతల నడుమ గణపతిని సాగనంపారు.వినాయకుని రూపం పలువురిని ఆకట్టుకునేలా ఉందని ఈ సందర్భంగా పలువురు భక్తులు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది గణపతి ఉత్సవాలు అంగరంగ వైభావంగా నిర్వహించడం జరుగుతుందని అదేవిదంగా ఈ ఏడాది కూడా ఇరవై రోజులు పాటు అత్యంత వైభవంగా గణపతి ఉత్సవాలు విశేష కార్యక్రమాల నడుమ నిర్వహించడం జరిగిందని అన్నారు.గ్రామస్తులు,కమిటీ సభ్యుల సహకారంతో అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా లడ్డూ వేలంపాట నిర్వహించారు.పోటీ పడి వేలంపాటను వావిలపల్లి బాలాజీ,ఉష దంపతులు రూ. 2 లక్షలకు కైవసం చేసుకున్నారు. అంబరాన్నంటేలా శోభాయాత్రలతో వెళ్లిరా గణపయ్య,మళ్లీ రా గణపయ్య అంటూ గణనాథుని గంగమ్మ ఒడికి చేర్చారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SAIRA BHANU W/O MOHAMMED HABIBE, previously called SAHERA BANU MOHAMMAD R/O 45-3-16/2, MTC PALEM, THATICHETLAPALEM VISAKHAPATNAM, now changed my name from SAHERA BANU MOHAMMAD to SAIRA BHANU. Henceforth I will be called as SAIRA BHANU for all purposes. (Ro.No.27265)

★ I, KATURI GRACE BEULAH W/O PALLAPATI VIJAYA KUMAR previously called PALLAPATI GRACE BEULAH R/O 150/151, SR GARDENS, STBL, SATTIVANIPALEM, NARAVA, VISAKHAPATNAM, now changed my Surname from PALLAPATI GRACE BEULAH to KATURI GRACE BEULAH. Henceforth I will be called as KATURI GRACE BEULAH for all purposes. (Ro.No.27266)

★ I, ADARI DALI SWATHI W/O Adari Chiranjeevi D.No: 38-31-143, Green Gardens, Marripalem, Visakhapatnam - 530018, Andhra Pradesh, India, Citizen of India. I intend to change my name from ADARI DALI SWATHI (Old Name) to MALLA DALI SWATHI (New Name). Hence forth be known/ called as MALLA DALI SWATHI. This publication for official Gazette purpose. ADARI DALI SWATHI (Ro.No.27407)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

vsp9:vsp9.qxd 03-10-2026 21:38 Page 1






## పెదబయలు జిపిసిఎం గ్యాస్ గోడౌన్ తాత్కాలిక మూసివేత

**పాడేరు,అక్టోబర్ 3,ప్రభాతవార్త:**

పెదబయలు జీపీసిఎం సొసైటీకి చెందిన భారత్ గ్యాస్ గోడౌన్ను శాశ్వతంగా మూసివేసినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదనీ గిరిజన సహకార సంస్థ (జిసిసి) పాడేరు డివిజన్ మేనేజర్ వి.క్రిష్ణ ప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పెదబయలు బ్రాంచ్ నిర్వహణలో గుర్తించబడిన కొద్దిపాటి అవకతవకలు, అలాగే గ్యాస్ గోడౌన్లో గుర్తించిన లోపాలు, ప్రధాన మరమ్మతులు అవసరమైన పరిస్థితుల నేపథ్యంలో బిపిసిఎల్ విశాఖపట్నం ఏరియా సేల్స్ ఆఫీసర్ ఈనెల ఒకటవ తేదీన గ్యాస్ పంపిణీ కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారన్నారు. బ్రాంచ్లో గుర్తించబడిన అవకతవకలకు సంబంధించి బ్రాంచ్ మేనేజర్ జి. అప్పన్నను ఇప్పటికే సస్పెన్షన్లో ఉంచడం జరిగిందని సంబంధిత అవకతవకలపై శాఖాపరమైన చర్యలు ప్రత్యేకంగా కొనసాగుతున్నాయన్నారు.గ్యాస్ గోడౌన్లో అవసరమైన ప్రధాన మరమ్మతులు గుర్తించిన లోపాల సరిదిద్దే పనులు ప్రస్తుతం చేపడుతున్నామన్నాడు.గోడౌన్ను సురక్షితంగా తగిన ప్రమాణాలతో పునరుద్ధరించిన అనంతరం గ్యాస్ పంపిణీ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామనీ డిఎం .స్పష్టం చేసారు. ఇక ఎల్ పి జి సిలిండర్ల సరఫరాకు సంబంధించి రెండు లోడ్ల సిలిండర్లు ఇప్పటికే బుక్ చేయబడ్డాయన్నారు.అవి గోడౌన్కు చేరిన అనంతరం జిసిసి పంపిణీ వ్యవస్థ ద్వారా వినియోగదారులకు సరఫరా చేయడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి. కావున పెదబయలు గ్యాస్ గోడౌన్ను శాశ్వతంగా మూసివేయడం గానీ, గ్యాస్ పంపిణీ కార్యకలాపాలను శాశ్వతంగా నిలిపివేయడం గానీ జరగలేదు. ప్రస్తుత తాత్కాలిక మూసివేతకు బ్రాంచ్లో గుర్తించబడిన అవకతవకలు, గోడౌన్లోని లోపాలు అవసరమైన ప్రధాన మరమ్మతులే కారణాలు, గోడౌన్లో మరమ్మతులు ,లోపాల సరిదిద్దే పనులు పూర్తయిన వెంటనే గ్యాస్ పంపిణీ కేంద్రాన్ని పునరుద్ధరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ చర్యలు కొనసాగుతున్నాయన్నారు. వినియోగదారులకు ఎల్పిజి సరఫరాను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామ డివిజనల్ మేనేజర్.వి. క్రిష్ణ ప్రసాదరావు స్పష్టం చేసారు.



## దుర్గా నవరాత్రుల పోస్టర్ ఆవిష్కరణ

**పాడేరు,అక్టోబర్3,ప్రభాతవార్త:**

శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దుర్గ నవరాత్రుల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రసిద్ధ గిరి కైలాస క్షేత్రము పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద కొలువు దీరిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దుర్గ నవరాత్రుల మహోత్సవాలు 2026 పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి రమాదేవి, గౌరవ అధ్యక్షులు తమర్బ నరసింహారావు, ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం వైదేహి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొమ్మోజి వెంకటరమణ,ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, కిముడు ప్రభాకరరావు, సిద్ద నాతి కొండలరావు, కిల్లు కోటి బాబు నాయుడు, యాదగిరి శ్రీనివాసరావు, కూడా సురేష్ కుమార్, మడగల ధర్మారావు, దాసరి నాగు, సల్ల రామకృష్ణ,మధు, విజయ భవానిసాగేని పెంటన్ పడాల్, కోనే శివ పత్తి మూర్తి,మహిళా ఉత్సవ కమిటీ అధ్యక్షులు : మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు: కె జ్యోతి,సాధనాల ఈశ్వరమ్మ కొండపల్లి సత్యవతి, సంయుక్త ప్రధాన కార్యదర్శి : కీముడు కాత్యాయని, ఎస్ రత్నకుమారి, రొబ్బి నిర్మల ముఖ్య కార్యనిర్వాహక సభ్యులు కే వసంత కుమారి, సాగెని అన్నపూర్ణ రమణమ్మ కె.రాజేశ్వరి సుడి చిలకమ్మ,మీనా,చిన్ని,సుధా, పార్వతమ్మ, ఈశ్వరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వన్యప్రాణి వారోత్సవాల వేడుకలు

**పాడేరు,అక్టోబర్3,,ప్రభాతవార్త:**



ప్రతి ఏటా దేశవ్యాప్తంగా అక్టోబర్ 2 నుండి 8 వరకు నిర్వహించే వన్యప్రాణి వారోత్సవాలు ఈ ఏడాది కూడా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ, పాడేరు డివిజన్, పాడేరు రేంజ్ ఆధ్వర్యంలో పాడేరు నంబర్ 1 స్కూల్ లో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన థీమ్ ఆవాసాలను అనుసంధానిద్దాం, వన్యప్రాణులను వృద్ధి చేద్దాం"లి అనే అంశంపై విద్యార్థులకు, గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించారు.

**విద్యార్థులే లక్ష్యంగా అవగాహన**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాడేరు రేంజ్ డిప్యూటీ రేంజర్ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ అడవి అనేది కేవలం చెట్లు, జంతువులు మాత్రమే కాదు, అది ఒక వ్యవస్థ అన్నారు. తూర్పు కనుమలలో భాగమైన పాడేరు అడవులు జీవవైవిధ్యానికి నిలయమని, ఇక్కడ ఏనుగులు, పులులు, చిరుత పులులు, ఎలుగుబంట్లు, అడవి పందులు, జింకలు, కొండచిలువలు, అనేక రకాల అరుదైన పక్షులు నివసిస్తున్నాయని వివరించారు.ఇటీవల కాలంలో రోడ్లు, భవనాలు, పోడు వ్యవసాయం, అటవీ నిర్మూలన వంటి మానవ కార్యకలాపాల వల్ల వన్యప్రాణుల ఆవాసాలు ముక్కలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి జంతువులు ఆహారం కోసం జనావాసాల్లోకి వస్తున్నాయని, ఇది మానవ-వన్యప్రాణుల సంఘర్షణకు దారితీస్తోందన్నారు. అందుకే విడిపోయిన ఆవాసాలను కారిడార్ల ద్వారా తిరిగి అనుసంధానం చేయడం ఇప్పుడు ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాడేరు రేంజ్ సెక్షన్ ఆఫీసర్లు పడాల్, వసంత కుమారి, పాడేరు, కించమండ, సూకూరు బీట్ ఫారెస్ట్ గార్డులు, పాడేరు నంబర్ 1 స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు వన్యప్రాణులపై వ్యాసరచన, బొమ్మల గీతల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

## గ్యాస్ వినియోగదారులకు ఇబ్బంది లేకుండా సమస్య పరిస్కరిస్తాం




**పాడేరు,అక్టోబర్3,ప్రభాతవార్త:**

పాడేరు మండల కేంద్రంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో టీడీపీ డివిజన్ నాయకుడు మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి విలేకరులతో పెదబయలు మండలంలో జీసీసీ ద్వారా సరఫరా చేస్తున్న గ్యాస్ వినియోగదారులు నెలకొంటున్న సమస్యలపై మాట్లాడుతూ జీసీసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల 1650 గ్యాస్ కనెక్షన్ వినియోగదారులకు ఓటీపీ లేకుండా గ్యాస్ సరఫరా చేయడం వల్ల ఈ సమస్య ఏర్పడిందని దాని కారణంగా సంబంధిత సెల్స్ అధికారి విజయవాడ వారు నాలుగు రోజుల క్రితం జీసీసీ గ్యాస్ వినియోగదారులను నిత్య భరత్ ప్రవేట్ ఏజెన్సీ వారికి గ్యాస్ సరఫరా భాద్యతను తాత్కాలికంగా అప్పగించారని అయితే ఓటీపీ లేకుండా గ్యాస్ సరఫరా చేసిన బాధ్యలను చట్టపరమైన చర్యలు తీసుకుంటారని మండలంలో గ్యాస్ వినియోగదారులకు ఇబ్బంది లేకుండా గ్యాస్ సరఫరా చేయాలని జే.సీ తో ఫోన్ ద్వారా టీడీపీ డివిజన్ నాయకుడు మాట్లాడం జరిగింది జేసీ శానుకూలంగా స్పందిస్తూ గ్యాస్ వినియోగదారులకు ఇబ్బంది లేకుండా సమస్యలను పరిష్కరిస్తానని జేసీ హామీ ఇచ్చారని టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రూడి త్రినాధ్, కర్జా అచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి ఉత్సవాలను ముహూర్తపు రాట

**పాడేరు,అక్టోబర్3,ప్రభాతవార్త;**



పాడేరు మెయిన్ బజార్ లో ఈనెల 16వ తేది నుండి జరగనున్న విజయదశమి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం ఉదయం ఉత్సవ ముహూర్తపు రాటను కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రతిష్ట చేశారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు వెయ్యకుల సత్యనారాయణ మాట్లాడుతు ఈ సంత్సరం దుర్గా దేవి ఉత్సవాలను సుమారు 8లక్షల వ్యయంతో అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని తిలిపారు.అన్ని వర్గాల ప్రజలసహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి లు యాదగిరి శ్రీను,బుద్దా జ్యోతికుమార్,ఉపాధ్యక్షులు గంగాపూజారి శివ,బోనంగి రమణ,కొట్టగుల్లి రామారావు,కోశాధికారి బూరెడ్డి రామునాయుడు ,పచ్చా బుజ్జి, పలాసి సురేష్, కార్యవర్గ సభ్యులు శివారాత్రి సురేష్,గగనం రాజు, తాజు, మోహన్ కుమార్, ప్రతాప్,సూరిబాబు సన్యాసిరావు మహిళలు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి డీఈగా సమరెడ్డి మాణిక్యం బాధ్యతల స్వీకరణ



**అరకులోయ, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

పంచాయతీరాజ్ శాఖ అరకు సబ్ డివిజన్ ఇన్‌చార్జి ఉప కార్యనిర్వహణ అధికారిగా (డీఈ) పాడేరు సబ్ డివిజన్ డీఈ సమరెడ్డి మాణిక్యం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం శాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## పీఎం జన్మన్, పీఎం ఆవాస్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**గూడెంకొత్తవీధి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



పీఎం జన్మన్, పీఎం ఆవాస్ గ్రామీణ్ పథకాల కింద ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు నేటికీ పూర్తిగా విడుదల కాకపోవడంతో పీటీజీ గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దామనపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారి కుందరి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణం కోసం ఉన్న పాత ఇళ్లను కూల్చివేసి చిన్నచిన్న పాకలు వేసుకుని గిరిజనులు జీవిస్తున్నారని, ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో గుడిసెలు కూలిపోయే ప్రమాదం ఉండటంతో వారు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. బిల్లుల విడుదల కోసం పలుమార్లు పీడీ, కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించడంతో పాటు పత్రికా ప్రకటనల ద్వారా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు బిల్లులు మంజూరు కాకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి పీఎం జన్మన్ నిధులను విడుదల చేయడంతో పాటు ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ.లక్షను కూడా వెంటనే మంజూరు చేయాలని కుందరి రామకృష్ణ డిమాండ్ చేశారు.

## వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



**గూడెంకొత్తవీధి, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఆర్.వి. నగర్ ఫారెస్ట్ రేంజ్ ఆధ్వర్యంలో ఏపీటీడబ్ల్యూఆర్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్)లోని దేరాల వద్ద 'ఏ.ఎస్.ఆర్ అరణ్య' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు వక్తృత్వ పోటీ నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఆర్.వి. నగర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మణికృష్ణ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందిస్తూ, బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. అడవులు, వన్యప్రాణులను సంరక్షించాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో కె. కృష్ణారావు, ఎఫ్ఎస్‌వోలు మహేష్, పుష్ప, ఎఫ్‌బీవోలు భూషణం, ఈశ్వర్, భద్రం, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### సీహెచ్‌సీ సూపరింటెండెంట్‌కు కాంట్రాక్ట్ వైద్యసిబ్బంది వినతి

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 3, (ప్రభాతవార్త):**



వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఒ హెల్త్ కాంట్రాక్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ( ఏపీ ఎమ్ హెచ్ సి జేఏసీ) పిలుపుమేరకు ముంచింగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తున్న వైజాగ్ ఆరోగ్యశాఖ సిబ్బంది ముంచింగిపుట్టు సీహెచ్‌సీ సూపరింటెండెంట్ కు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలో పని చేస్తున్న సుమారు 14,600 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారని, వీరిలో స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసీ అధికారులు మరియు ఇతర పారామెడికల్, అనుబంధ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారని పేర్కొన్నారు. దాదాపు 16 సంవత్సరాలుగా పారామెడికల్ పోస్టులకు తగినంతగా రెగ్యులర్ నియామకాలు జరగకపోవడం వల్ల అర్హతలు, అనుభవం కలిగిన సిబ్బంది సుదీర్ఘకాలంగా కాంట్రాక్ట్ ఉద్యోగులుగానే కొనసాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని వారు పేర్కొన్నారు.

## 9 వరకు భూ హక్కుదారులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**ముంచంగిపుట్టు, అక్టోబర్ 3, (ప్రభాతవార్త):**

మండలంలో గల 23 పంచాయతీల పరిధిలో అక్టోబర్ 3 నుండి 9వ తేదీ వరకు భూ హక్కుదారులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్థానిక తహసిల్దార్ వంజంగి త్రినాధ నాయుడు ఒక ప్రకటనలో స్థానిక విలేకరులకు తెలిపారు. ఇటీవల మండల వ్యాప్తంగా 23 పంచాయితీల పరిధి 46 గ్రామాలలో 46 గ్రామాలలో చేపట్టిన భూ రీ సర్వే ప్రక్రియలో భాగంగా భూహక్కుదారులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసిల్దార్ త్రినాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3 నుంచి 9వ తేదీ వరకు ఆయా గ్రామాలలో రీ సర్వే డిటి భూపతి రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో భూ హక్కు దారులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేపడతామన్నారు.23 పంచాయతీల పరిధిలోని 46 గ్రామాలకు రీసర్వే పూర్తయిన అనంతరం 2,294 మంది పట్టాదారులకు పాస్ పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సంబంధిత భూహక్కుదారులు నిర్ణీత తేదీల్లో తమ గ్రామాల్లో నిర్వహించే పంపిణీ కార్యక్రమానికి హాజరై పాస్ పుస్తకాలు పొందాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గ్రామస్థుల ఆర్థిక సహకారంతో అదనపు తరగతి గది

**పాడేరు,అక్టోబర్3,ప్రభాతవార్త:**



కించురు పంచాయతీలో మోడల్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాల ఉరుగొండ నందు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు ఆర్థిక సహకారంతో అదనపు తరగది గది రేకులతో షెడ్ నిర్మించుకోవటం జరిగింది. పాఠశాల షెడ్ నిర్మాణం కొరకు సహకరించిన గ్రామస్తులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషకారి స్వామినాయుడు ఉపాధ్యాయులు వలసనైని కొండలరావు, శెట్టి ఈశ్వరరావు, సింహాచలం నావీజ ఎస్ఎంసి చైర్మన్ . మంతి నాయుడు, వైస్ చైర్మన్ కె. జ్యోతి ధన్యవాదములు తెలిపారు.

## వనుగుపుట్టులో 'మీ భూమి - మీ హక్కు' పట్టాల పంపిణీ



**ముంచంగిపుట్టు, అక్టోబర్ 3, (ప్రభాత వార్త):**

మండలం ఏనుగురాయి పంచాయతీ పరిధిలోని వనుగు పుట్టు గ్రామంలో 'మీ భూమి - మీ హక్కు' పట్టాల పంపిణీ కార్యక్రమం శనివారం కూటమి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అర్హులైన రైతులకు పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, రైతులకు భూమిపై శాశ్వత హక్కు కల్పించడం, భూ సంబంధిత సమస్యలకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పట్టాలు పొందిన రైతులు వాటిని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ఆర్. శ్రావణ్ కుమార్, టీడీపీ ప్రధాన కార్యదర్శి కె. జగత్ రాయ్, జనసేన ప్రధాన కార్యదర్శి జి. సతీష్, మాజీ సర్పంచ్ వి. లక్ష్మణ్, సీనియర్ నాయకులు కె. రఘునాథ్, తెలుగు యువత అధ్యక్షులు ఎం. చిన్ని, యూనిట్ ఇన్‌చార్జి కె. బలరాం, యువ నాయకులు కె. తిరుపతి, టి. మోహన్, వీఆర్వో, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభలు : ఎంపీడీవో

**ముంచంగిపుట్టు ,అక్టోబరు 3, (ప్రభాతవార్త):**



మండలంలో గల అన్ని గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరిగిందని ముంచంగిపుట్టు మండల ఎంపీడీవో , ప్రత్యేక అధికారి కే ధర్మారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాబోయే ఆర్థిక సంవత్సరం నకు ప్రజా ప్రణాళిక తయారు చేసుకునే విధివిధానాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ప్రజా ప్రణాళిక తయారు చేసుకునే బాధ్యత ప్రజలపైనే ఉందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ కార్యక్రమాలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు విశదీకరిస్తూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ నిధులు రాబడులు ఖర్చుల గురించి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. జర్జుల, కించాయి పుట్టు, సుజన కోట గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభల్లో ప్రత్యేక అధికారిగా వ్యవహరించడం జరిగిందన్నారు. పంచాయితీ అభివృద్ధి అధికారులు, ఆయా పంచాయతీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.గ్రామ సభల అనంతరం పంచాయతీల్లో గల పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో,ప్రత్యేక అధికారి కె . ధర్మారావు తెలిపారు.

## వైసిపి నేతలకు ఐడి కార్డుల పంపిణీ



**కొయ్యూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మండల వైసీపీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ నేతృత్వంలో శుక్రవారం మండల కేంద్రమైన రాజేంద్రపాలెం పంచాయతీ పరిధి గ్రామాలు సురేంద్ర పాలెం, కొత్త వీధి, సోలాబు, జోగంపేట లలో వైసిపి కార్యకర్తలకు ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ మాట్లాడుతూ - ప్రస్తుతం గ్రామాలలో వైసీపీ పట్ల ఉన్న ఆదరణ చూస్తుంటే రానున్న ఎన్నికల నాటికి పార్టీ మరింత బలోపేతమై, అధికారంలోకి రావడం ఖాయమని అభిప్రాయపడ్డారు. అలాగే పార్టీ కార్యకర్తలు ఆకస్మికంగా మృతి చెందుతే వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయంగా పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ ప్రకటించదాన్ని ఆయన కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో పలువురు వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై భారీ గుంత.. పొంచి ఉన్న ప్రమాదం

### ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంపై వాహనదారుల ఆవేదన

**ముంచంగిపుట్టు, అక్టోబరు 3 (ప్రభాతవార్త) :**



వనబసింగి పంచాయతీ కేంద్రం సమీపంలో ముంచంగిపుట్టు-పెదబయలు వెళ్లే ప్రధాన రహదారిపై భారీ సొరంగం తరహా గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. రహదారి మధ్యలోనే గుంత ఏర్పడటంతో రాత్రివేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏమాత్రం అప్రమత్తత లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత ప్రమాదకర పరిస్థితి ఉన్నప్పటికీ సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు కనీసం హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడంపై ప్రజలు, వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తక్షణమే గుంతను పూడ్చి రహదారికి మరమ్మతులు చేపట్టడంతో పాటు హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## డోకులూరు-పెదలంక అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గూడెంకొత్తవీధి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

పెదవలస పంచాయతీ పరిధిలోని పెదలంక గ్రామంలో పీఎం జన్మన్ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ కృష్ణారావు, డోకులూరు, పెదలంక గ్రామ పెద్దల చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కృష్ణారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలను డోలి రహితంగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. గిరిజనుల పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు పంచాయతీ ప్రజలు, పెదలంక గ్రామస్తుల తరఫున ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డోకులూరు నుంచి పెదలంక వరకు సుమారు రూ.1.80 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణవంశీ, జనసేన పార్టీ నాయకులు కోటి, పాల్సు, మర్రి చంటిబాబు, ఆనంద్ పాల్‌తో పాటు గ్రామ పెద్దలు గబులంగి అప్పారావు, గబులంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. డోకులూరు, పెదలంక గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## చోరీకి గురైన వాహనాలు చాకచాక్యంగా పట్టివేత

**డుంబ్రిగుడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



చోరికు గురై న ద్విచక్ర వాహనాలను స్థానిక పోలీసులు చాకచాక్యంగా పట్టుకుని రెండు రోజుల్లో చేదించారు. దీనికి సంబంధించి వివరాలు డీఎస్పీ రాజాసింహరెడ్డి స్థానిక పోలీసు స్టేషన్లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత నెల 29న కుసుమవలస గ్రామానికి చెందిన వంతాల త్రినాథ్ అనే గిరిజనుడు పల్సర్ బైకు చోరీకి గురైందని స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. కేసును నమోదు చేసిన ఎస్సై సురేష్ చోరిపై విస్తృత తనిఖీలు చేపట్టారన్నారు. జాతీయ రహదారిలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా నంబరు ప్లేట్లు లేని వాహనాలతో కొంతమంది మైనర్లు నడుపుతుండడంపై ఆరా తీశారు. ఈ మేరకు నలుగురు మైనర్లను విచారించగా గుట్టు బయట పడిందన్నారు. శృంగవరపుకోటలోని ఆర్టీసీ బస్ స్టేషన్లో స్కూటీ, హుకుంపేట సంతలో పల్సర్ బైకు, చటువాలో పల్సర్, పాడేరు కాంప్లెక్స్ లో ఒకటి, అరకులోయలో ఒకటితోపాటు విడి భాగలు తీసిన పల్సర్ బైకుతో ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.ఎస్.పి పేర్కొన్నారు. నలుగురు మైనర్లను చోరికి సహకరించిన హుకుంపేట మండలం రంగశీల పంచాయతీ బోడిగుడ గ్రామానికి చెందిన కుంబిడి వెంకటరావు అనే నిందితుడిని రిమాండ్ తరలించామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సీఐ కోటేశ్వరరావు, అరకులోయ ఎస్సై మల్లేశ్వరరావు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిన్ - బ్యాగ్ సిస్టంపై అవగాహన కార్యక్రమం

**కొయ్యూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

తడి చెత్త, పొడిచెత్త, హానికర చెత్తలను ఇంటి వద్ద వేరువేరుగా విభజించి వేర్వేరు బ్యాగులలో వేయడంపై గ్రామస్తులకు అవగాహన కల్పించినట్టు కొయ్యూరు ఎంపీడీవో జేడివి ప్రసాద్ రావు తెలిపారు. శనివారం మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీలో బిన్ బ్యాగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తడి చెత్త అంటే ఏమిటి? పొడి చెత్త అంటే ఏమిటి? హానికర చెత్త అంటే ఏమిటి? అనే విషయాలను ప్రజలకు వివరించారు. ప్రజలు తడి పొడి హానికర చెత్తలను వేరువేరుగా విభజించడం, వేరు వేరు బ్యాగులలో వేయడం అలవర్చుకోవాలన్నారు. ప్రజలు ఈ కార్యక్రమం పై అవగాహన కలిగి ఉంటే గ్రామాలలో పర్యావరణ పరిశుభ్రత ఏర్పడుతుందన్నారు. పలువురు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన



**గూడెంకొత్తవీధి,అక్టోబర్ 3 ప్రభాతవార్త :**

విద్యార్థుల్లో వ్యవసాయ రంగంపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న వ్యవసాయ పారిశ్రామిక సందర్శనలో భాగంగా జి.కె.వీధి కేజీబీవీ విద్యార్థులు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరిశోధనా కేంద్రంలో కొనసాగుతున్న వ్యవసాయ పరిశోధ నలు, ఆధునిక సాగు విధానాలు, పంటల అభివృద్ధికి అనుసరిస్తున్న శాస్త్రీయ పద్ధతుల గురించి తెలుసుకు న్నారు. పాఠ్యాంశాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో వ్యవసాయ విధానాలను పరిశీలించడం ద్వారా విద్యా ర్థులకు ప్రాయోగిక పరిజ్ఞానం లభించింది. కార్యక్రమంలో వ్యవసాయ ఉపాధ్యాయురాలు, ఫిజిక్స్ ఉపాధ్యా యురాలు విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. విద్యార్థులు ప్రత్యక్షంగా వ్యవసాయ పరిశోధనలను పరిశీలిం చడం ద్వారా కొత్త విషయాలను తెలుసుకున్నారని కేజీబీవీ ప్రిన్సిపల్ గొర్లె లావణ్య సరస్వతి తెలిపారు.

## మౌలిక వసతుల కల్పనే ధ్యేయం : మంత్రి

**పాడేరు,అక్టోబర్3,ప్రభాతవార్త:**



గిరిజన ప్రాంతాల సర్వాంగీణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 'ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్' (పీఎం జన్మన్) నిధులతో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వివిధ మండలాల్లో రూ. 7068.96 లక్షల (రూ.70.68 కోట్లు) అంచనా వ్యయంతో నిర్మించిన 75.64 కిలోమీటర్ల పొడవైన 30 తారు రోడ్లను 2026 అక్టోబర్ 05వ తేదీన ఘనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రారంభించనున్నారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , స్థానిక శాసన సభ సభ్యులు, పాడేరు, అరకు వ్యాలీ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం చేపట్టింది. సీతారామరాజు జిల్లాలో ఈ రోడ్ల నిర్మాణం ద్వారా మారుమూల గిరిజన ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మెరుగై, ఆర్థిక, సామాజిక పురోగతికి బాటలు పడనున్నాయి.

## 10,11,12 తేదీల్లో రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలు



**కొయ్యూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలలో స్థానిక పాఠశాల పీఎం శ్రీ జి టి డబ్ల్యూ ఏ స్కూల్ బాయ్స్ కొయ్యురు -1 లో అండర్ 14, అండర్ 17, అండర్ 19 బాల బాలికల కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈనెల 10, 11, 12 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లా పల్నాడు జడ్పీ హైస్కూల్లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా స్థాయిలో అండర్ 14 బాలురు 10 మంది,బాలికలు 10మంది, అండర్ 17 విభాగంలో బాలురు ఫ్రీ స్టైల్ 10 మంది, గ్రీకోరామన్ 10 మంది, అండర్ 17లో బాలికలు 10 మంది, అండర్ 19 బాలురు ఆరుగురు, బాలికలు 7గురు రాష్ట్ర స్థాయి పోటీల లో పాల్గొంటారని కొయ్యూరు రెజ్లింగ్ అకాడమీ ఇన్స్ట్రక్టర్ అంబటి నూకరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జిల్లా స్థాయి పోటీలను స్థానిక తాసిల్దార్ ప్రారంభించడం జరిగిన్నారు. ఈ రెజ్లింగ్ పోటీల కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ శ్రీనివాసరావు, ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్, పీడీ,పియిటి పాల్గొన్నారు.

## తర్లగూడలో 'మీ భూమి - మీ హక్కు' పట్టాల పంపిణీ

**ముంచింగిపుట్టు, అక్టోబర్ 3, (ప్రభాతవార్త):**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2023-24 లో రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో 'మీ భూమి - మీ హక్కు' పేరుతో రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా వనుగుమ్మ పంచాయతీ తర్లగూడ గ్రామంలో శనివారం పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి చేతుల మీదుగా 43 మంది భూ యజమానులకు పట్టా పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2023-24 మధ్య చేపట్టిన భూ రీ-సర్వేలో తమ పంచాయతీ పరిధిలో కేవలం నాలుగు గ్రామాల్లో మాత్రమే సర్వే పూర్తయిందని, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ రీ-సర్వే ఉపయోగపడుతుందన్నారు. రెవెన్యూ సర్వేయర్ లలిన్ కుమార్, వైసీపీ నాయకులు నీలకంఠం దేవా, లక్ష్మీనారాయణ, వైసీపీ వార్డు కన్వీనర్లు భాస్కర్, వెంకటరావు, గణేష్, సుబ్బారావు, మొంగు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దొంగతనం కేసుల్లో నిందితులకు జైలు శిక్ష



### కసంకోట సీఐ అల్లు స్వామి నాయుడు

కసింకోట, అక్టోబర్ 3, ప్రభాతవార్త;

కసింకోట పోలీస్ స్టేషన్లో నమోదైన మూడు దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్న కోటవు రట్ల మండలం రాజుపేట గ్రామానికి చెందిన పొలమర్శెట్టి దుర్గాప్రసాద్, మునపాక మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన దొడ్డి ఆది బాబులకు 15 నెలల కఠిన కారాగాల శిక్ష, 1500 రూపాయల జరిమానా న్యాయస్థానం విధించిందని సిఐ అల్లు స్వామి నాయుడు వెల్లడించారు. మండలంలోని తాళ్లపాలెం గ్రామానికి చెందిన కొల్లి సత్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ జక్కుల నాగేశ్వరరావు కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసులో సుమారు 8 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి అని తెలిపారు. అదే గ్రామానికి చెందిన గమ్మిని నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కే లక్ష్మణరావు కేసు నమోదు చేశారని చెప్పారు. ఈ కేసులో బంగారు వెండి ఆభరణాలతో పాటు లక్ష రూపాయలు నగదు చోరీకి గురైందని చెప్పారు. అలాగే చరకం గ్రామానికి చెందిన గుర్రి దేవుళ్ళు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ పి మనోజ్ కుమార్ కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసులో బంగారు గొలుసు ఉంగరాలు, చెవి దిద్దులు చోరీకి గురయ్యా అని తెలిపారు. పై మూడు కేసుల్లో నిందితులపై నేరం రోజు కావడంతో అనకాపల్లి 12వ మెజిస్ట్రేట్ ఏ రమేష్ నిందితులకు శిక్ష విధించారని సిపి స్వామి నాయుడు తెలిపారు. ఈ కేసులకు సంబంధించి సిఐ స్వామి నాయుడును, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్ వానిలను అనకాపల్లి ఎస్పీ అభినందించారు.

## హరిపురం స్కూల్ చైర్మన్‌గా ధూళి అప్పలనానాజీ ఎన్నిక

రాంబిల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండలంలో హరిపురం గ్రామంలోని పాఠశాలలో స్కూల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఈరోజు నిర్వహించారు. వారం క్రితం ఇరుపార్టీ వర్గాల మధ్య విభేదం రావడంతో ఆగిపోయిన ఎన్నికలు ఈరోజు శనివారం నిర్వహించారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. స్కూల్ చైర్మన్‌గా ధూళి అప్పలనానాజీ, వైస్ చైర్మన్‌గా ధూళి అమ్మెజిమ్మ ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులుతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు తదితరులు హాజరై నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లను అభినందించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది.

## ఎలమంచిలిలో వరుస చోరీలు - భయం గుప్పిట్లో ప్రజలు

ఎలమంచిలి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:

పట్టణంలో వరుస చోరీలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. శుక్రవారం రాత్రి ఒకే రోజు మూడు ఇళ్లలో చోరీలుజరిగాయి. పట్టణంలోని ఓరుగంటి వారి వీధిలో తాళం వేసి ఉన్న ఒక ఇంటిలో, ఎస్బీఐ కాలనీలో రెండు గృహాల్లో చోరీకి పాల్పడినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ఓరుగంటి వారి వీధిలో తాళాలు వేసి ఉండటంతో ఇంటి యజమానులు వచ్చేంతవరకు ఏం పోయిందనేది తేలలేదని పట్టణ ఎస్ఐ సావిత్రి తెలిపారు. నిత్యం జనసంచారం ఉండే వీధుల్లోనే చోరీలు జరగడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వెంకటనగరం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం



పాయకరావుపేట, అక్టోబర్ 3, ప్రభాతవార్త

పాయకరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటనగరం గ్రామంలో నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్ర మానికి, గ్రామ ప్రజలతో ప్రత్యేక ప్రజా సంబంధాలు, శాంతిభద్రతలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గంజాయి నిర్మూలన, మహిళల భద్రత, నేరాల నివారణ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ వంటి పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. గంజాయి, అక్రమ రవాణా వల్ల కలిగే వ్యక్తిగత, సామాజిక నష్టాలు చట్టపరమైన పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు, గంజాయి విక్రయాలు లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలు గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి, మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులకు సహకరించాలని సూచించారు.

### మహిళలపై నేరాల నివారణ..

మహిళల భద్రత, వారికి కల్పించబడిన చట్టపరమైన రక్షణలు , అత్యవసర హెల్ప్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం జరిగింది. వేధింపులు, గృహహింస తదితర ఘటనలు చోటుచేసుకున్నప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

### రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో..

వెంకటనగరం గ్రామం సున్నితమైన గ్రామంగా గుర్తించబడిన నేపథ్యంలో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి వివాదాలు, ఘర్షణలు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా జరిగేలా గ్రామ ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికలకు సంబంధించిన ఏవైనా సమస్యలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామ ప్రజలు చురుకుగా పాల్గొని, శాంతిభద్రతలు, ప్రజా భద్రత, గ్రామంలో ప్రశాంత వాతావరణం పరిరక్షణలో పోలీసులకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.వినోద్‌బాబు, సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

## గాంధీ జయంతి నాడు రోడ్డెక్కిన విమ్స్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

### 20 ఏళ్లుగా ఇంక్రిమెంట్ లేక అప్పుల పాలవుతున్నామని ఆవేదన -నోటిఫికేషన్ జీతం రూ.17,000, ఇస్తున్నది రూ.15,000.. వివక్షపై విచారణ జరపాలని డిమాండ్

విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నగరంలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విమ్స్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ తాము 300 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులమని, తమలో కొందరు 6 ఏళ్లుగా, కొందరు 10 ఏళ్లుగా, మరికొందరు ఏకంగా 20 సంవత్సరాల నుంచి విమ్స్ కే తమ జీవితాలను అంకితం చేశామనితెలిపారు. 2018 నవంబర్ 30న జీవో.ఎంఎస్.నెం.224, . ద్వారా చివరి నియామకాలు జరిగినప్పటికీ, తాము అంతకుముందు నుంచే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతుల్లో విధులు నిర్వహిస్తూ ఆసుపత్రి అభివృద్ధిలో భాగస్వాములయ్యామని పేర్కొన్నారు. ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆఫీస్ సబార్డినేట్లు, ఎం.ఎన్.ఓ, ఎఫ్.ఎన్.ఓ, పారా మెడికల్ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్నామని, విమ్స్‌లో ఒక్క రెగ్యులర్ ఉద్యోగి కూడా లేరని, మొత్తం ఆసుపత్రి వ్యవస్థ తమ భుజాలపైనే నడుస్తోందని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి విమ్సేనని అన్నారు. 2020-21లో విమ్స్ రాష్ట్ర కోవిడ్ ఆసుపత్రిగా ఉన్నప్పుడు ప్రపంచమంతా ఇళ్లలో దాక్కున్న సమయంలో తాము ప్రాణాలకు తెగించి, కుటుంబాలను వదిలి రోగులకు సేవలందించామని, ఆనాడు తమను కోవిడ్ యోధులు అన్నారని, నేడు తమ బ్రతుకులే ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విమ్స్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సోమనాథ్ స్వాభిమాన్ యాత్రకు సింహాచలం నుంచి ప్రత్యేక బస్సు

సింహాచలం, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఆంధ్రప్రదేశ్ సోమనాథ్ స్వాభిమాన్ యాత్ర--2026'లో భాగంగా సింహాచలం దేవస్థానం నుంచి ఎంపికైన భక్తులతో కూడిన ప్రత్యేక బస్సు శనివారం విజయవాడకు బయలుదేరింది. ఈవో జల్లేపల్లి వెంకటరావు ఆదేశాల మేరకు భక్తులకు రవాణా, బస, భోజన సౌకర్యాలను కల్పిస్తూ దేవస్థాన అధికారులు ఏర్పాట్లు చేశారు. విజయవాడ చేరుకున్న యాత్రికులకు వన్‌టౌన్‌లోని సి.వి. రెడ్డి ఛారిటీస్‌లో బస, భోజన వసతి కల్పించారు. అక్టోబర్ 4న ఉదయం విజయవాడ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న అనంతరం ప్రత్యేక రైలులో భక్తులు సోమనాథ్ యాత్రకు బయలుదేరనున్నారు. యాత్రలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను దేవస్థానం అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.



## ప్రమాదాలకు కారణం అతివేగం.. బారికేడ్ల తొలగింపే

### రోడ్డు ప్రమాద స్థలాలను పరిశీలించిన ట్రాఫిక్ పోలీసులు



ఆనందపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు నెలల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలపై ట్రాఫిక్ పోలీసులు, హైవే, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేపట్టారు. నార్త్ ట్రాఫిక్ సీఐ సీహెచ్. ఉమాకాంత్, ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ పి. పాపారావు ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించి, ప్రమాదాలకు దారితీసిన కారణాలను విశ్లేషించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలకు ప్రధానంగా మితిమీరిన వేగం, హైవేపై ఏర్పాటు చేసిన బారికేడ్లను కొంతమంది వాహనదారులు అనధికారికంగా తొలగించి రోడ్డు దాటడం వంటి కారణాలు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. బారికేడ్లను తొలగించి ఇష్టానుసారంగా రోడ్డు దాటడం వల్ల వాహనాలు ఢీకొనే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై హైవే, రవాణా శాఖ అధికారులతో ట్రాఫిక్ పోలీసులు చర్చించారు. తొలగించిన బారికేడ్లను తిరిగి ఏర్పాటు చేయాలని హైవే అధికారులకు సూచించారు. అలాగే వాహనదారులను అప్రమత్తం చేసేందుకు అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ లిమిట్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఆనందపురం నుంచి పెందుర్తి వరకు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లకు రేడియం పెయింటింగ్ వేయాలని హైవే అధికారులకు సూచించారు. రాత్రి సమయాల్లో స్పీడ్ బ్రేకర్లు వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయడంతో పాటు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, నిర్ణీత వేగ పరిమితిలోనే ప్రయాణించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

## మృతి చెందిన టీడీపీ కార్యకర్తకి ఆర్థిక సాయం అందించిన నాయకులు

పద్మనాభం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండలంలో పాతకొవ్వాడ గ్రామంలో ఇటీవల మృతి చెందిన టీడీపీ కార్యకర్తకి మండల టీడీపీ నాయకులు శనివారం రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అయితే ఇదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పొన్నాడ వరప్రసాదు ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ప్రసాదు ఇరవై సంవత్సరాల నుండి టీడీపీకి సేవలను అందించడంతో మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ ఆధ్వర్యంలో నాయకులు సేకరించిన సుమారు రెండు లక్షల రూపాయలను భీమిలి ఇనచార్జి చిక్కాల విజయబాబు మృతుడు ప్రసాదు భార్య సత్యవతికి అందజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాము,రామరాజు, గంగరాజు,శ్రీరామమూర్తి, కోన శ్రీను,రాము,గెద్ద ప్రసాదు, ఎర్రిబాబు, నందిన,బుచ్చిపంతులు పాల్గొన్నారు.

## ఎండాడలో బొత్స అనూష అభినందన సభను విజయవంతం చేయాలి



పద్మనాభం,అక్టోబర్ 3, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో ఎండడలో ఈనెల ఐదున జరగనున్న నూతన వైసీపీ ఇనచార్జి బొత్స అనూష తొలి అభినందన సభను విజయవంతం చేయాలని మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ కె.రాంబాబు నాయకులను కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి సుమారు ఏభై మందికి పైబడి ప్రజలను తరలించడానికి కృషి చేయాలని చెప్పారు. నాయకులు,కార్యకర్తలు నిరాస, నిస్పృహలను విడనాడాలని వారు అన్నారు. అలాగే సర్పంచ్, ఎంపీటీసీలకు పోటీచేయనున్న అభ్యర్థులు పేర్లు తమకు అందజేయాలని అన్నారు. నాయకులు బంగారప్పడు, పద్దు,మురళీరాజు, సన్యాసినాయుడు, సత్యనారాయణ,అల్లు అప్పలరాజు, చైతన్య, గాడు అప్పలరాజు, నారాయణరావు,గురునాయుడు పాల్గొన్నారు.

## గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒకు స్వచ్ఛభారత్ అవార్డు

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త




గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒకు 2026 స్వచ్ఛ భారత్ అవార్డును విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ గాంధీ జయంతి సందర్భంగా అందజేశారు. ప్రధానంగా గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ స్వచ్ఛభారత్‌లో భాగంగా 2014 నుండి జీవీఎంసీతో కలిసి వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. జీవీఎంసీ, ఏపీపీసీబీ, కోరమండల్ ఫెర్టిలైజర్స్‌తో కలిపి ఈ ఏడాది 8000 కాటన్ బేగ్‌లు విద్యా సంస్థల్లో, రైతులకు పంపిణీ చేసింది. వంటింటి వ్యర్థాలను ఎరువుగా తయారు చేయడం పై శిక్షణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తోంది. ఇరవై వేల మందికి మన కూరగాయల తోటలో భాగంగా దేశీయ తెలుపు, నలుపు వంగ, పచ్చిమిర్చి టమాటా పసుపు, ఎరుపు బంతినారు పంపిణీ చేయడం జరిగింది. అలాగే వనమాలి గార్డెనర్స్ సొసైటీ కి కూడా కొంత మేర నారు, విత్తనాలు అందజేసింది. జివిఎంసి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణా మండలితో కలిసి స్వచ్ఛభారత్ అవగాహన కార్యక్రమాలను విద్యాసంస్థల్లో నిర్వహించింది. చిత్ర లేఖనం పోటీలు, దేశీయ విత్తనాలతో రాఖీ లు తయారు చేసింది. హరిత యోగాలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణా మండలితో కలిసి పండ్ల జాతి మొక్కలు నాటడం జరిగింది. విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌తో కలిసి 40 వేల పండ్ల జాతి మొక్కలు, 1000 మహాగని చెట్లు ఆదివాసీలతో నాటించడం జరిగింది. హెచ్‌పిసిఎల్‌తో కలిసి డ్రాయింగ్ కాంపిటీషన్స్, వ్యాస రచన, వక్తృత్వపోటీలు నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ తో కలిసి 2.5 కోట్లు సీడ్ బాల్స్ తయారు చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధికారులకు, రేంజర్లు, ఇతర సిబ్బందికి శిక్షణ ఇచ్చింది. నేషనల్ గ్రీన్ కార్ప్స్ తో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పది జిల్లాలలో నేచర్ వర్క్ షాప్ లు నిర్వహించడం జరిగింది. నేషనల్ గ్రీన్ కార్ప్స్ లోని జిల్లా కోఆర్డినేటర్, గ్రీన్ టీచర్స్ కి ఎకో ఫ్రెండ్లీ లివింగ్ సిస్టం మీద, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడటం వల్ల అనర్థాల మీద అవగాహన కల్పించడం జరిగింది. దేశీయ విత్తనాలతో రాఖీలు తయారు చేయడం, పెద్ద చెట్లకు రాఖీలు కట్టి వృక్షాబంధన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే తాటి పళ్ళు నాటించడం, ఎల్ నినో సూపర్ ఎల్ నినో ల ప్రభావం వల్ల పంటలు పండించే అవకాశం లేదు అని విద్యార్థులు చేత కొండల దగ్గర చిరు ధాన్యాలు జల్లడం ద్వారా పశుపక్ష్యాదులకు ఆహారం అందుబాటులో ఉంచేందుకు అవగాహన కల్పించింది. విశాఖలో 50 విద్యా సంస్థలతో, హెచ్పీసీఎల్ తో, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తో ఆరు లక్షల సీడ్ బాల్స్ తయారుచేసి కొండల మీద వేయడం జరిగింది. 20,000 పిచ్చుకల కోసం గూళ్ళు ఏర్పాట చేయడం జరిగింది. పశుపక్షాదులకు నీటి కోసం 40 వేల నీటి పాత్రలో ఏర్పాటు చేసింది. ఎన్ సి సి విద్యార్థులకు 1900 మందికి ఎకో ఫ్రెండ్లీ లివింగ్ సిస్టం, స్వచ్ఛ భారత్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఇంపేక్ట్ , సీడ్ బాల్స్ తయారీ మీద సబ్బవరం, అరుకు లోయల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది, సంకల్ప ఆర్ట్ విలేజ్ లో ప్రకృతి ఆధారిత పంటలు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, కట్టె గానుగ మీద అవగాహన కల్పించడం విభిన్న విద్యా సంస్థల విద్యార్థులకు, ఎన్‌సిసి క్యాడెట్లకు అవగాహన కల్పించింది గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ. వీటన్నింటినీ దృష్టిలో తీసుకుని ఈ అవార్డు అందజేశారు.

## కలకాలం గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ సేవలు అందించాలి

### పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి -ఇంటి దగ్గర ఎవరికి వారే కూరగాయలు పండించు కోవాలి -శీతోష్ణస్థితి వేడెక్కి కుండా కృషి చేయాలి : ఎం.అభిషిక్త్ కిషోర్, జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాత వార్త

కలకాలం గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ సేవలు అందించాలి అని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం అభిషిక్త్ కిషోర్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి వేడుకల్లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ సిరిపురం జంక్షన్‌లో చిల్డ్రన్స్ ఎరీనా లో నిర్వహించిన ఎగ్జిబిషన్ ను ఆయన సందర్శించి ఇంటి దగ్గర కూరగాయలు పండించే వారికి గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ తీసుకుని వచ్చిన దేశీయ వంగ, టమాటా, పచ్చి మిరప, బంతి మొక్కల నారు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి అని కోరారు. ఎవరి ఇంటి దగ్గర వారే కూరగాయలు పండించు కోవాలి అని అన్నారు. శీతోష్ణస్థితి వేడెక్కి కుండా ఉండేందుకు మొక్కలు నాటి పెంచాలని కోరారు.

## అనంతుని సన్నిధిలో 6న వరుణజపం, వరుణయాగాలు నిర్వాహణ

పద్మనాభం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి సన్నిధిలో రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈ నెల ఆరువ తేదీన జరగనున్న వరుణజపం, వరుణయాగం, సహస్రఘటాభి షేకాలను విజయవంతం చేయాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి బండారు ప్రసాదు కోరారు. అయితే అనంతుని కొండ దిగువన ఉన్న కుంతీమాధవస్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం ఏడు గంటలకు వరుణజపం, ఏడున్నర గంటలకు వరుణయాగం, శివాలయంలో పదిన్నర గంటలకు సహస్రఘటాభి షేకాలు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జీవీఎంసీ ఎన్నికల్లో బ్రాహ్మణులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి

### బ్రాహ్మణ పెద్దలు, సంఘాల నాయకుల డిమాండ్



విశాఖపట్నం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

విశాఖ నగర జనాభా నిష్పత్తి, నగర అభివృద్ధిలో బ్రాహ్మణ సామాజికవర్గం పాత్రను గుర్తించి రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు బ్రాహ్మణ అభ్యర్థులకు తగిన సంఖ్యలో వార్డుల నుంచి పోటీ చేసే అవకాశం కల్పించాలని పలువురు బ్రాహ్మణ పెద్దలు, వివిధ బ్రాహ్మణ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం విశాఖపట్నంలో నిర్వహించిన బ్రాహ్మణ ఆత్మీయ సమావేశానికి సుమారు 400 మంది బ్రాహ్మణులు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. నగరంలోని పలు వార్డుల్లో బ్రాహ్మణ ఓటర్ల సంఖ్య ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉందని వారు పేర్కొన్నారు. అర్హత, ప్రజాసేవ పట్ల ఆసక్తి ఉన్న బ్రాహ్మణ అభ్యర్థులకు కార్పొరేటర్ టికెట్లు కేటాయిస్తే స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు సామాజికవర్గ సంక్షేమానికి కూడా దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. జీవీఎంసీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న అర్హులైన బ్రాహ్మణ అభ్యర్థులకు తగిన ప్రాతినిధ్యం కల్పించేలా ప్రధాన రాజకీయ పార్టీల అధిష్ఠానాల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లాలని సమావేశంలో ప్రాథమికంగా నిర్ణయించారు. నగరంలోని బ్రాహ్మణ సామాజికవర్గం ఐక్యంగా పనిచేసి ఈ అంశంపై పార్టీలను కోరాలని నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో బ్రాహ్మణ ప్రముఖులు చెరువు రామకోటయ్య, సుహాసిని ఆనంద్, కేశాప్రగడ నరసింహమూర్తి, గాడేపల్లి ప్రభాకర శాస్త్రి, ముళ్లపూడి కోటేశ్వరరావు, రాచకొండ దశరథరామయ్య, వీవీ గిరి, నేరెళ్ల కామేశ్వర శర్మ, సోమయాజుల విజయ్‌కుమార్ శర్మ, నూకల సూర్యప్రకాష్, నెమ్మలూరి గణేష్, గంటి రవికుమార్ తదితరులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో బ్రాహ్మణులు, జీవీఎంసీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆసక్తిగల అభ్యర్థులు పాల్గొన్నారు.

## బస్సుల సురక్షిత నిర్వహణపై అవగాహన సదస్సు

### ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి - రవాణా అధికారులు

మాధవధార అక్టోబర్ 3 ప్రభాతవార్త

కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సుల సురక్షిత నిర్వహణ, ప్రయాణికుల భద్రత, మోటార్ వాహన చట్టాలు, నిబంధనలపై బస్సు ఆపరేటర్లు, యజమానులు, డ్రైవర్లకు అవగాహన కల్పించేందుకు ఉప రవాణా కమిషనర్ విశాఖపట్నం కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమం లో ఉప రవాణా కమిషనర్, ఆర్‌టీఓ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సత్యం నాయుడు, ఇతర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సుల నిర్వహణలో ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బస్సులను నిర్దేశిత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించడంతో పాటు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రతకు భంగం కలిగించే అనధికారిక వస్తువులు, నిబంధనలకు విరుద్ధమైన లగేజ్‌ను బస్సుల్లో రవాణా చేయరాదని సూచించారు. లగేజ్‌ను సురక్షితంగా, నిబంధనలకు అనుగుణంగా మాత్రమే తరలించాలన్నారు. నిర్దేశిత వేగ పరిమితులను పాటిస్తూ, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని డ్రైవర్లకు సూచించారు. బస్సుల్లో అత్యవసర ద్వారాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఫైర్ డిటెక్షన్, అలారం వ్యవస్థలు తదితర భద్రతా పరికరాలు ఎల్లప్పుడూ సక్రమంగా పనిచేసే స్థితిలో ఉండేలా యజమానులు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైవర్లను నియమించుకునే ముందు వారి డ్రైవింగ్ లైసెన్స్ చెల్లుబాటు, అర్హత, అనుభవం తదితర వివరాలను తప్పనిసరిగా ధృవీకరించాలని సూచించారు. అలాగే డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ, ప్రతి ఆరు నెలలకు ఒకసారి బీపీ, షుగర్, కంటి చూపు తదితర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలిపారు.

### మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

డ్రైవర్లు, హెల్పర్లు మద్యం సేవించి విధులకు హాజరుకాకుండా బస్సు యజమానులు, ఆపరేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే మోటార్ వాహన చట్టం, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాత్రి వేళ ఇతర వాహనాల డ్రైవర్లకు ఇబ్బంది కలిగించే అధిక కాంతి ప్రసరించే డ్యాజిలింగ్ లైట్లను వినియోగించరాదని, నిబంధనలకు అనుగుణమైన లైట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. బస్సుల ఫిట్‌నెస్, భద్రతా పరికరాలు, అత్యవసర ద్వారాలు, డ్రైవర్ల అర్హత, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం తదితర అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం బస్సు యజమానులు, ఆపరేటర్లు, డ్రైవర్ల ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ రహదారి భద్రత కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## అభ్యర్థుల ఎన్నికల వ్యయంపై పకడ్బందీ నిఘా

### ప్రతి ఆరు వార్డులకు ఒక ఆడిట్ బృందం ఏర్పాటు

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



జీవీఎంసీ రెండో సాధారణ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నమోదు చేసి, ఆడిట్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి అధికారులను ఆదేశించారు. నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను నిర్ణీత విధానంలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం 'జీవీఎంసీ ఎన్నికలు--2026 అభ్యర్థుల ఎన్నికల వ్యయంపై శిక్షణ' కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవరెడ్డి, మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దయానిధితో కలిసి స్టేట్ ఆడిట్, ట్రెజరీ, కో-ఆపరేటివ్ శాఖల అధికారులకు ఎన్నికల వ్యయ నమోదు, పరిశీలన, ఆడిట్ విధానాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డి.వి. రమణమూర్తి మాట్లాడుతూ అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని ఎలా లెక్కించాలి, ఏయే అంశాలను నమోదు చేయాలి, వ్యయ ఖాతాలను ఏ విధంగా నిర్వహించాలనే అంశాలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రత్యేక రిజిస్టర్లను నిర్వహిస్తూ అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన ప్రతి అంశాన్ని పద్ధతిగా నమోదు చేయాలని సూచించారు. అభ్యర్థుల డిపాజిట్, ఎన్నికల వ్యయ పరిమితి తదితర అంశాలపై కూడా అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రచారంలో వినియోగించే వాహనాలు, జెండాలు, టోపీలు, బ్యానర్లు, ఇతర ప్రచార సామగ్రి, జన సమీకరణ, భోజన ఏర్పాట్లు తదితరాలకు అయ్యే ఖర్చులను నిబంధనల ప్రకారం లెక్కించాలని తెలిపారు. అభ్యర్థి లేదా ఆయన నియమించిన ఏజెంట్ ద్వారా అందజేసే వివరాలను పరిశీలించి, సంబంధిత రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కోసం ప్రతి ఆరు వార్డులకు ఒక ఆడిట్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థుల వ్యయ వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రికార్డుల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో అధికారులు రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు అతీతంగా నిష్పక్షపాతంగా, తటస్థంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అనంతరం విధుల నిర్వహణకు పరిమిత సమయం మాత్రమే ఉండే అవకాశం ఉన్నందున అధికారులు ముందుగానే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులు, జోనల్ కమిషనర్లతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవరెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని లెక్కించే విధానం, నమోదు చేయాల్సిన అంశాలు, రిజిస్టర్ల నిర్వహణ, వ్యయ పరిశీలన, ఆడిట్ ప్రక్రియపై అధికారులకు వివరించారు. కార్యక్రమంలో జీవీఎంసీ డీపీఓ నాగార్జున, అసిస్టెంట్ ఎగ్జామినర్, స్టేట్ ఆడిట్, ట్రెజరీ, కో-ఆపరేటివ్ శాఖల అధికారులు, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గాజువాకలో ప్రధాన ఆకర్షణగా పెదగంట్యాడ కూడలి

గాజువాక,అక్టోబర్ 3,ప్రభాతవార్త

పెదగంట్యాడ వద్ద చేపడుతున్న 130 అడుగుల 4 లైన్ల రహదారి విస్తరణ పనులు పూర్తయితే ఈ కూడలి గాజువాక నియోజకవర్గానికే ప్రధాన ఆకర్షణగా నిలవనుందని రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు తెలిపారు. మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్‌తో కలిసి శనివారం ఆయన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జంక్షన్ లో ఉన్న చేపల మార్కెట్‌ను వేరే చోట అధునాతనంగా నిర్మిస్తామని, పేదల కోసం స్థానికంగా 'అన్న క్యాంటీన్' ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వెల్లడించారని పేర్కొన్నారు. పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని, కాలుష్య నివారణకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. ఈ విస్తరణతో పారిశ్రామిక, నివాస ప్రాంతాల మధ్య అనుసంధానం పెరిగి ట్రాఫిక్ కష్టాలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులి రమణా రెడ్డి, నమ్మి అప్పారావు, సోమినాయుడు, అప్పలరాజు, కడవల రమణ, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

